మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## దీపాదాసు మున్షిని కలిసిన కాంగ్రెస్ నేతలు


టిపిసిసి వ్యవహారాల ఇంచార్జి దీపాదాసును మార్యదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

**బెజ్జంకి, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి, ఎఐసిసి కార్యదర్శి దీపాదాస్ మున్షిని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే డా॥కవ్వంపల్లి సత్యనారాయణ అధ్వర్యంలో మండల నాయకులు అమెను మార్యద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఒగ్గు దామోదర్, అక్కరవేణి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో పోలీసు కవాత్


పోలీసు బలగాలతో కవాతులు నిర్వహిస్తున్న పోలీసులు

**నిజాంపేట(ఖేడ్) , మే 7 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపేటలో నారాయణ ఖేడ్ ఎస్.ఐ. విద్యచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలున ప్రశాంతం వాతావారణంతో పాటు స్వేచ్ఛా యుూతంగా పోలింగ్ జరిగేలా చూస్తామన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోబాలు, బెదిరింపులకు లోంగకుండా వినియోగించుకోవాలని అన్నారు. గ్రామ వీధుల్ల పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకట్‌రెడ్డి, సి.ఐ. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
### -సీపీ అనురాధ


ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీపీ డా॥అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సీపీ డా॥అనురాధ అన్నారు. జిల్లా కేంద్రంలోని అర్డీఓ కార్యాలయంలో మంగళవారం అమె పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతవంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి జిల్లా యంత్రాంగంతో కలిసి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు వజ్రాయుధమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కేతకి ఆలయంలో న్యాయమూర్తి పూజలు


కేతకి సంగమేశ్వరుడిని దర్శించుకుంటున్న న్యాయమూర్తి ఎస్‌కె కన్‌కట్టే

**ఝరాసంగం, మే 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవితో కొలువున్న శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని మంగళవారం జిల్లా లీగల్ సర్వసెస్ అథారిటి, సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె కన్‌కట్టే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి ఆలయ ఆవరణలో అమృతగుండంలో పాద ప్రక్షాళన చేసుకుని ఆలయంలో అర్చకులు వేద మంత్రాల వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. న్యాయమూర్తిని ఆలయ అర్చకులు ఆశీర్వచానలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువా, పూల మాలలతో సత్కరించారు.

# ఆ 'ఇద్దరి'పై సీనియర్లు రుసరుస

-కాంగ్రెస్‌లో ముదిరిన 'ఆధిపత్య'పోరు
-ఇద్దరు వ్యక్తుల వ్యవహారశైలితో
-పార్టీకి కార్యక్రమాలకు అంటిముట్టనట్లు ఉంటున్న సీనియర్లు
-సిద్దిపేట కాంగ్రెస్ పరిస్థితి మూడు మూతాలు అరు గ్రూపులు
-ఇద్దరు వ్యక్తులను కట్టడిచేయకుంటే
-సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీకి గడ్డుకాలమే!.




**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** సిద్దిపేట నియోజకవర్గంలో ఇద్దరు వ్యక్తుల వ్యవ హారశైలితో సీనియర్ నాయకులు పార్లమెంటు ఎన్నిక ల్లో అంటిముట్టన్నట్లు ఉంటున్నారు. మెదక్ పార్ల మెంటు ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి గెలువలన్న సిద్ది పేట ఓటర్లే కీలకంగా నిలుస్తూ వస్తున్నారు.ఆ ఇద్దరు వ్యక్తుల తీరుతో రెండు దశాబ్ధాలుగా కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న సీనియర్ నాయకులు సైతం అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు. మెదక్ పార్లమెంటు పరిధి లో సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, నర్సాపూర్, సంగా రెడ్డి, మెదక్, పటాన్‌చెరువు నియోజక వర్గాలు ఉన్నాయి. మెదక్ పార్లమెంటు ఆవిర్భావం నుంచి ఇక్కడ ఏ పార్టీ అభ్యర్థులైన గెలవాలన్నా సిద్దిపేట ఓటర్లు ఎటు మొగ్గుచూపితే వారు విజయకేతనం ఎగరవేస్తు వస్తున్నారు. ఈ క్రమంలో సిద్దిపేటపై సిఎం రేవంత్‌రెడ్డితోపాటు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్ చార్జి మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావులు ప్రత్యేక దృష్టిసారించినా ఆ ఇద్దరు వ్యక్తుల ఒంటెద్దుపోకడలతో మొదటికే మోసం వచ్చే పరిస్థితులు నెలకొన్నాయి. ఇద్దరు వ్యక్తల తీరు పై నియోజకవర్గంలోని సీనియర్ నాయకులతోపాటు కార్యకర్తలు సైతం కారాలు మిరియాలు నూరుతు న్నారు. ఇప్పటికే ఆ ఇద్దరి వ్యక్తులపై టిపిసిసి అధి ష్టానంతో పాటు సిఎం రేవంత్‌రెడ్డికి సైత ం ఫిర్యాదు చేశారు. అ ఇద్దరు వ్యక్తులు కలిసి ఏవైనా పార్టీ కార్య క్రమాలు చేపడితే సీనియర్ నాయకులు దూరంగా ఉంటు న్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూడు మూతాలు అరు గ్రూపులు గా విడిపోయి ఎవరికి వారే యమున తీరే అన్నట్లుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కింద స్థాయి క్యాడర్ అయోమయానికి గురువుతున్నారు. నియోజకవర్గంలో పార్టీకి ఓటు బ్యాంకు ఉన్నప్పటికి ఇద్దరు వ్యక్తుల తీరు సీనియర్ నాయకులు అంటి ముట్టనట్లు ఉండడంతో పార్టీకి నష్టం జరుగుతుందని స్వయాన అ పార్టీ క్యాడరే చర్చించుకోవడం గమన్హారం. సిద్దిపేట నియోజకవర్గంలో గ్రూపులు విడవ కుంటే మల్లన్నసాగర్‌లో మునుగుతారని ఇప్పటికే మంత్రి పొన్నం హెచ్చరించిన పార్టీ నాయకుల తీరులో మాత్రం మార్పురావడం లేదు. అధిపత్య పోరు లో కాంగ్రెస్ పార్టీకి ఎంపి ఎన్నికల్లో నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని పార్టీ క్యాడరే బహిరంగంగా మాట్లాడుకోవడం విశేషం. పార్టీ నాయకులు సమ న్వయం లోపంతో సిద్దిపేట నియోజకవర్గంలో ఆ పార్టీకి గడ్డుకాలం ఎదురయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పం దించి అధిపత్యపోరుకు ముగింపు పలకకపోతే ఎంపి ఎన్నికల్లో ఓట్లపై ప్రభావం చూపేఅవకాశాలు ఉన్నాయి. పార్టీ అధిష్టానం ఏమేరకు స్పందిస్తుందో వేచి చూడ్దాం.

## అధికారుల గైర్హాజరుపై మండిపడిన ఎంపిపి
### -హాజరుకాని అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపిడివోకు ఆదేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

**హుస్నాబాద్, మే 7,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లకావత్ మానససుభాష్ అధ్యక్షత వహించారు.నిర్వహించిన సమావేశానికి కొన్ని శాఖల అధికారులు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడు నెలలకు ఒక్క సారి జరిగే సమావేశానికి డివిజన్ స్థాయి అధికారులు రాకుండా కింది స్థాయి అధికారులను పంపిస్తే సమస్యలు ఎలా పరిష్కారమౌతాయని ప్రశ్నించారు.సమావేశాని హాజరుకాని అధికారులు ఎందుకు రాలేదో సమాదానం చెప్పాలని సమాదానం చెప్పని వారికి మండల ప్రజా పరిషత్ అధికారి నోటీసులు అందించాలని ఆదేశించారు.సమావేశానికి హాజరైన ఎంపిటిసిలు పలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు.సమస్యలు త్వరలోనే పరిష్కరించే విధంగా సహకరిస్తామని ఎంపిపి మానససుభాష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో మల్లిఖార్జునరెడ్డితో పాటు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు దేవసాని నిర్మలనరసింహారెడ్డి ఎంపిటిసిలు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రోడ్డెక్కిన అన్నదాతలు


రోడ్డుపై బైఠాయించిన రైతులు

**కొల్చారం, మే7 ప్రభాతవార్త:** కొల్చారం మండలం సంగాయిపేటలో అన్నదాతలు రోడ్డెక్కారు. తూకం వేసిన ధాన్యం తరలింపులో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రైతులు ఆందోళన బాట పట్టారు. ఈ సంఘటన మంగళవారం కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో చోటుచేసుకుంది. మెదక్-జోగిపేట ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. రైతుల నిరసనతో రహదారికి ఇరువైపులా పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటన స్థలానికి స్థానిక ఎస్ఐ మహమ్మద్‌గౌస్ చేరుకొని డీఎస్‌వోతో మాట్లాడి సమస్యను వివరించారు. డీఎస్‌వో హామీ మేరకు తూకం వేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు పంపుతామని డీఎస్‌వో హామీ ఇచ్చారని ఎస్ఐ రైతులకు నచ్చచెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్ మాట్లాడుతూ ధాన్యం తూకం వేసి పదిహేను రోజులు అవుతున్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా లారీలు రాక తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని అన్నారు. డీఎస్‌వో నుండి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించి ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు అవగాహన కలిగి ఉండాలి
### -ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇంచార్జీ శంకర్


.రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట,మే7,ప్రభాతవార్త :** ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఆయిల్‌ఫెడ్ సిద్దిపేట జిల్లా ఇంచార్జీ శంకర్ అన్నారు. మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలో ఆయిల్‌ఫామ్ సాగుచేస్తున్న తోటలను వ్యవసాయ,ఉద్యానవన,ఆయిల్‌ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులు పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో అయిల్‌ఫెడ్ డిప్యూటీ మేనేజరు ప్రవీణ్‌రెడ్డి,ఉధ్యాన అధికారి మమత, వ్యవసాయ విస్థరణ అధికారి సబిహా,ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ రవళి,విజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు.. నేలకొరిగిన చెట్లు, తడిసిన ధాన్యం


చౌటకూరు మండల పరిధిలో ఈదురు గాలులకు చెట్లు పడిపోయిన దృశ్యం


నీటితో తడిసి పోయిన వరి ధాన్యం

**చౌటకూరు మండలంలో**

**చౌటకూరు, మే 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శివంపేట్, తార్దన్‌పల్లి, కొర్పల్, ఉప్పరగూడెం, బొమ్మరెడ్డి గూడెం తదితర గ్రామాల్లో కురిసన అకాల ర్షాలకు అన్నదాతలు ఆగమయ్యారు. ఆరు కాలం కష్టించి పండించిన వరి ధాన్యం రోడ్డుపై ఆరబెట్టుకోగా ఆకాలంగా కురిసిన వర్షంతో తడిసిముద్దయ్యాయి. ఈదురుగాలులకు మండల కేంద్రమైన చౌటకూరులో తహసీల్దార్ కార్యాలయం ముందున్న వేప చెట్టు పూర్తిగా కూలిపోయింది. జాతీయ రహదారిపై ప్రయాణీకులు కొంత వరకు ఇబ్బంది పడాల్సి వచ్చింది. నష్టాలకు గురైన రైతులకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి మండల రైతులు వినతి చేస్తున్నారు.

**వెల్దుర్తి మండలంలో**

**వెల్దుర్తి, మే7 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలంలో మంగళవారం సాయంత్రం వాతావరణంలో ఒక్కసారిగా మార్పు వచ్చి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పండింది. గత కొన్ని రోజులుగా ఎండ వేడిని తట్టుకోలేక ఇబ్బందులు పడుతుండటంతో ఒక్కసారిగా వరుణుడు కణికరించాడు. భారీ వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం కొంత మేరకు తడిసింది.

**హుస్నాబాద్ నియోజకవర్గంలో**

**హుస్నాబాద్,మే7,ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయింది.హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం ఉరుములు మెరుపులతో గంట పాటు వర్షం భీబత్సం సృష్టించింది.దీంతో వేసవి ఎండ వేడితో అల్లాడుతున్న ప్రజలు కాస్త సేదదీరారనే చెప్పవచ్చు.అయితే కురిసిన అకాల వర్షానికి రైతులు మాత్రం ఆగమయ్యారు. వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యంతో పాటు అమ్మకానికి సిద్దంగా ఉన్న ధాన్యం,కొంత మంది రైతుల తూకం వేసిన బస్తాలు సైతం తడిసి ముద్దయ్యాయి.అంతే కాకుండా హుస్నాబాద్ మార్కెట్ యార్డుతో పాటు పలు గ్రామాలలో కుప్పలుగా పోసిన ధాన్యంతో పాటు ఆరబెట్టుకున్న ధాన్యం నీటిలో కొట్టుకుపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

**బెజ్జంకి మండలంలో..**

**బెజ్జంకి, మే 7, ప్రభాతవార్త :** మంగళవారం మండల వ్యాప్తంగా ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాల కారణంగా వరి ధాన్యం తడిసి పోయిందని రైతులు తీవ్ర అవేదన వ్యక్తం చేస్తున్నారు. అరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకే మార్కెట్ యార్డుల్లోకి తరలించి తూకం వేసేందుకు వేచి చూస్తున్న రైతులకు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురువడంతో ధాన్యం కుప్పలపై పరదలు కపిన్నప్పటికీ అతి వేగంగా ఈదురు గాలలు రావడంతో పరదలు కొట్టుకుపోయి ధాన్య తడిసిపోయింది. ఈదురు గాలులతో మామిడి కాయలు రాలిపోవడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగింది. తడిసిన ధాన్యాన్ని కోతలు విధించకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు


అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం


అకాల వర్షంతో తడిసిన ధాన్యం

## ప్రజలు సురక్షిత ప్రయాణానికి తగు చర్యలు
### -జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేస్ చెన్నూరి

**సంగారెడ్డి టౌన్, మే 7, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రధాన పట్టణాలైన సంగారెడ్డి, పటాన్ చెరులలో ప్రజలు సురక్షితంగా ప్రయాణం చేసేందుకు తగు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి తెలిపారు. సంగారెడ్డి, పటాన్‌చెరులలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లతో చర్చించి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగు ఏర్పాట్లు చేశామన్నారు. సంగారెడ్డిలో పాత బస్టాండ్ నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గ్రంథాలయం వరకు బొలార్డ్స్ ఏర్పాటు చేయడం, ఐబి సిగ్నల్ వద్ద బోలార్డ్స్ ఏర్పాటు చేసి, ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం, పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి హైదరాబాద్ బస్టాప్ వరకు బోలార్డ్స్ ఏర్పాటు చేసి ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం, కంది చౌరస్తాలో యూ టర్న్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పటాన్‌చెరు బస్ స్టాప్ ఎదురుగా రోడ్డుపై ఆటోలు నిలిపే ప్రదేశాన్ని ఖాళీ చేయించి రోడ్డు వెడల్పు చేయడం, ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పటాన్‌చెరు మార్కెట్ రోడ్డు వద్ద యూ టర్న్ మూసి వేయడం జరిగిందని, నవ పాన్ ఎక్స్ రోడ్డువద్ద రోడ్డు వెడల్పు చేయడంతో పాటు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేశామన్నారు.ఔటర్ రింగ్ రోడ్డు వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తీసేయడంతో పాటు సైన్ బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. ఓటర్ రింగ్ రోడ్డు వద్ద వాహనాలు నిలువకుండా నో స్టాప్ బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాశమైలారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద బోలార్డ్స్ ఏర్పాటు చేసి ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేశామన్నారు. లక్డారం చౌరస్తాలో గుంతలను పూడ్చడం జరిగిందని, రోడ్డు వెడల్పు చేయడం, ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేశామన్నారు. డి మార్ట్ గోడౌన్ వద్ద కొత్తగా యూటర్న్ ఏర్పాటు చేశామన్నారు. సంగారెడ్డి, పటాన్‌చెరు పట్టణాల్లో ఫూట్ పాత్‌పై చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారులు కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డుకు ఇరు వైపులా పూవులు, పండ్ల వ్యాపారాలు చేసుకునే వారు సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కల్గచేయడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు కారకులవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.

వ్యాపారులు తమ దుకాణాలను వెనుకకు జరుపుకోవాలని, కొనుగోలు దారుల వాహనాలు రోడ్లపై నిలుపకుండా చూసు కోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్క రు రోడ్డు నిబంధనలు పాటిస్తూ ఉండాలని, ప్రమాదాల నివారణకు తమ వంతు చర్యలు తీసు కోవాలని జిల్లా ఎస్‌పి సూచించారు.

## ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి
### -పిసిసి మాజీ చీఫ్ హనుమంతరావు


విలేఖరులతో మాట్లాడుతున్న పిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపి వి హనుమంతరావు

**జహీరాబాద్, మే 7, ప్రభాతవార్త:** ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగుడుతూదేశంలో భారతీయ జనతా పార్టీ మత చిచ్చు రేపుతోందని పిసిసి మాజీ చీఫ్, మాజీ ఎంపి వి హనుమంతరావు మండిపడ్డారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణానికి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి ఓట్ల కొరకు దేవుళ్లను సైతం బజార్లకు ఈడ్చుతూ దిగజారుతున్నారని విచారం వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన హామీలైన 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, విదేశీ బ్యాంకుల్లో అక్రమంగా దాచుకున్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాల్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని మోసం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఢిల్లీలో రైతులు మద్దతు ధరకై ఆందోళన చేస్తే వారిని నిర్దాక్షిణంగా అణిచివేతకు పాల్పడిందన్నారు. హిందువుల కోట్ల కొరకు బిజెపి మైనార్టీలపై విషం కక్కుతూ వారిని శత్రువులుగా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అధికారంలోకి రాగానే మైనార్టీ రిజర్వేషన్లు ఎత్తివేస్తాం అని ప్రకటించలేదా అని నిలదీశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆంధ్ర ముస్లింలకు తాళాలు ప్రకటిస్తూ తెలంగాణ ముస్లింలపై విద్వేషం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత దేశాన్ని సమైఖ్యంగా ఉంచేందుకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రను కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నిర్వహించారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ సంపదను పరిశ్రమలను ప్రయివేటు వ్యక్తులు అంబాని, ఆధానీలకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోని బడా వ్యాపారులకు 16 లక్షల కోట్లు రుణాలకు మాఫీ చేసింది కాని రైతులు రుణాలను ఎందుకు మాఫీ చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్‌ను భారీ మెజార్టీతో పార్లమెంట్‌కు పంపాలని నియోజకవర్గ ప్రజలకు సూచించారు. సమావేశంలో టిఎస్ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, పిసిసి సభ్యులు కాజా ఫక్రుద్దీన్, టిజెఎస్ తాలుకా కన్వీనర్ మొగుడంపల్లి ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో భారీగా నగదు స్వాధీనం


వాహనాల తనిఖీలలో నగదు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

**సిద్దిపేట రూరల /కోహేడ/చిన్నకోడూరు, మే 7, ప్రభాతవార్త :** సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వరెడ్డి తన సిబ్బందితో కలిసి మంగళవారం లక్ష్మీదేవిపల్లి చౌరస్తాలో అకస్మికంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. సిద్దిపేట మోహిన్‌పూర్‌కు చెందిన రిజ్వానబేగం తన కారులో ఎలాంటి అధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.1.82,000 నగదును సీజ్ చేశారు.

**చిన్నకోడూరులో..**

నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ శివారులో చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలో రూ.54.400 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ స్టాటికల్ సర్వేలెన్స్ చెక్‌పోస్టు శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా సిద్దిపేటకు చెందిన గాదగోని వెంకటేష్ ఎలాంటి అధారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ. 54,400 సా ్వధీనం చేసుకున్నారు.

**కోహేడలో.. :** అకస్మిక వాహనాల తనిఖీలలో భాగంగా మండల పరిధిలోని గొట్లమిట్ట గ్రామ శివారులో ఎస్ఐ తిరు పతి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుం డగా చింతపల్లి రమణ తన వాహనంలో రూ. 2,00,000 ఎలాంటి అధారాలు లేకుండా తీసు కొని వెళ్తుండగా సీజ్ చేశారు. బొమ్మదేవేన శ్రీనివా స్ తన వాహనంలో రూ. 66,000 వేలు ఎలాంటి అధారాలు లేకుండా తీసుకెళ్తుండగా సీజ్ చేశారు.



అల్లూరి సీతారామ రాజుకు నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్

## అల్లూరి సీతారామ రాజుకు నివాళ్లు

కంటోన్మెంట్, మే 7 ప్రభాతవార్త: ఆంగ్లేయులను గడగడలాడించిన దీరుడు అల్లూరి ఎసీతారామ రాజు శత వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్ వద్ద స్వామి వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించని వర్ధంతి వేడుకలకు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దయానంద్ యాదవ్, కార్యదర్శి శశిరాజ్ యాదవ్, ప్రకాశ్ యాదవ్, ముత్యాలు, నాగభూషణం, మధు, రాజు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక



బోరబండ రాజ్‌నగర్ సంక్షేమ సంఘం, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గ్రేటర్ మాజీ ఉపమేయర్ బాబాఫసియుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కమిటి సభ్యులు

యూసుఫ్‌గూడ, మే 7, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు ఆకర్షితులై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరుగ్యారెంటీల అమలుకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మాజీ డిప్యూటిమేయర్ బోరబండ కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. బోరబండలోని రాజ్‌నగర్ బస్తీ సంక్షేమ సంఘం కమిటి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆయన సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా బాబాఫసియుద్దీన్ మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో అధ్యక్షులు జైభీమ్ యాదగిరి, కమిటి సభ్యులు శ్రీకాంత్, నందగౌడ్, చారి, సాయి, ఓంకార్, తదితరులు చేరారు.

## ఎస్ఆర్ నగర్ హాస్టల్‌లో అరాచక చర్య

**కొన్ని నీళ్ళు వాడినందుకు దాడి చేసిన హాస్టల్ ఓనర్లు**



హైదరాబాద్, మే7, ప్రభాతవార్త: నగరంలోని స్టూడెంట్ ఏరియాగా ప్రాచుర్యం పొందిన ఎస్ఆర్ నగర్ ప్రాంతంలో గల హాస్టల్‌కి వచ్చిన యువకుడిపై దాడి జరిగిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, ఒక ప్రైవేటు హాస్టల్‌లో ఉంటున్న తన స్నేహితుడిని కలవడానికి వచ్చిన యువకుడు, తెలియక హాస్టల్‌లో కొన్ని నీళ్ళు వాడుకున్నాడన్న కారణంతో కోపోద్రిక్తులైన హాస్టల్ నిర్వహకులు ఆ యువకుడిపై దాడికి పాల్పడ్డారు. రోడ్డుపైకి లాగి చొక్కా చిరిగేలాగ విచక్షణారహితంగా కొట్టారు. స్థానికులు గొడవను ఆపే ప్రయత్నం చేస్తున్నా గానీ ఆ నిర్వహకులు వినిపించుకోలేదు. దాడి చేసిన హాస్టల్ నిర్వహకులలో ముసలి వాళ్ళతో పాటూ ఆడవారు కూడా ఉన్నారు. దాంతో ఈ దుశ్చర్యను ఖండిస్తూ స్థానికంగా చుట్టుపక్కల ఉండే విద్యార్థులు తమ తమ చారవాణులతో వీడియో తీసి సామాజిక మాధ్యమమైన ట్విట్టర్ (ఎక్స్)లో పెట్టారు. కేవలం స్నేహితుడిని కలవడానికొచ్చిన వ్యక్తి నీళ్ళు వాడాడన్న కారణంతో నడిరోడ్డు మీద కొట్లాటకు దిగడంతో నెటిజన్లు సదరు హాస్టల్ నిర్వహకుల చర్యపై తీవ్ర విమర్శలు చేస్తూ మండిపడ్డారు. వారిని పిసినిగొట్టు హాస్టల్ ఓనర్లుగా పోలుస్తూ నిరసన తెలిపారు. బాదితుడు స్థానిక పోలీసులను ఆశ్రయించడంతో, దాడికి పాల్పడిన హాస్టల్ నిర్వహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎన్నికల నిర్వాహణకు సర్వం సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికల నిర్వాహణకు 3986 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నిపోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వాహణకు అవసరమైన మ్యాన్ పవర్, మిషనరీ సిద్దంగా ఉందని తెలిపారు. 1250మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మైక్రో అబ్జర్వర్లుగా నియమించి శిక్షణ ఇచ్చామని ప్రతి బూత్‌లో మహిళా పోలింగ్ అధికారిని కేటాయించామన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్న దృష్టా ,పోలింగ్ కేంద్రాలను ఓటర్లకు పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులను 80శాతం అందించామని ఒకటిరెండు రోజుల్లో అన్ని పూర్తి చేస్తామన్నారు. ఓటర్ గైడ్ ఇన్ఫర్మేషన్ బుక్‌లెట్‌ను పంపిణీ చేయడంతోపాటు ఇంటింటికి స్టిక్కర్ వేస్తున్నామని తెలిపారు. పోలింగ్ రోజు తమ పోలింగ్ బూత్‌లో క్యూలైన్ గురించి తెలుసుకునేందుకు క్యూ మేనేజ్మెంట్ యాప్ ద్వారా వెసులుబాటు కల్పిస్తున్నామని వివరించారు. హైదరాబాద్ సిపి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ..పోలింగ్ సజావుగా ప్రశాతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిఆర్‌సి, స్ట్రాంగ్‌రూమ్స్, కౌంటింగ్ సెంటర్ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మే11 సాయంత్రం 5ంటల నుంచి ప్రచార కార్యక్రమాలు నిషేదమని తెలిపారు. . సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం పోలింగ్ డేట్ తెలిపే ఓటర్ స్టిక్కర్, ఐఓట్ ఫర్ షూర్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎన్నికల అదనపు కమిషనర్ అలివేలు మంగతాయారు, హోం ఓటింగ్ నోడల్ అధికారి డిప్యూటీ కలెక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర భారతీయుల సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రభుత్వం పట్టించుకోవాలి



సమావేశంలో అభివాదం తెలుపుతున్న జన్ సంఘ్ నేతలు

సైఫాబాద్, మే 7 ప్రభాతవార్త: ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి వలస వచ్చిన ఉత్తర భారతీయుల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేయాలని జన్ సేవా సంఘ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ్ అధ్యక్షుడు ఆర్.పి.సింగ్, ప్రధాన కార్యదర్శి రాజురంజన్‌చౌదరి, కోశాధికారి బినీత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా చిన్న, చిన్న వ్యాపారాలతోపాటు కూలి పనులు చేసుకుంటూ తమ కుటుంబాలతో జీవిస్తున్న ఉత్తర భారతీయులను పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వాలు ఉత్తర భారతీయులను గుర్తించి అదుకోవాలని కోరారు. అలాగే ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో మంచి అభ్యర్థులను గుర్తించి ఓట్లు వేయాలని, ఇందుకోసం తాము బుధవారం ప్యారడైజ్ నుంచి మలక్‌పేట వరకు ప్రజలకు ఓటుపై అవగాహన కల్పించడం కోసం కార్త ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు. విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎల్.ఎం.చౌదరి, పరమానందశర్మ, మధన్‌లాల్‌రావల్, ఎండి మునీర్ తదితరులు పాల్గొన్నారు .

## జిహెచ్ఎంసి సర్కిల్ విభాగాల్లో ఎయిర్ కూలర్ల సరఫరా



జిహెచ్ఎంసీ కార్యాలయంలో ఎయిర్ కూలర్లను ప్రారంభిస్తున్న బిఎంఇయు అధ్యక్షులు కె.ప్రకాశ్ తదితరులు

అడ్డగుట్ట, మే 7 ప్రభాతవార్త: జిహెచ్ఎంసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికుల కార్యాలయాల్లో వేసవిలో ఎయిర్ కూలర్లు, మంచీను సరఫార చేయాలని బిఎంఇయు అధ్యక్షులు శంకరన్న జిహెచ్ఎంసి ఉన్నతాధి కారులకు విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు మంగళవారం సికింద్రాబాద్‌లోని సర్కిల్ 29,30లోని వివిధ సెక్షన్లలో ఎయిర్ కూలర్లను మంగళవారం జోనల్ అధ్యక్షుడు కె.ప్రకాశ్, జోనల్ కమిషనర్ రవికిరణ్ దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన స్పందించి ఆయా సెక్షన్లలో ఎయిర్ కూలర్లను, మినీ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసినందుకు బిఎంఇయు అధ్యక్షులు నర్సింగ్‌రావ్, యూనియన్ నాయకులు జహింగీర్, పోచాలు, సుధాకర్, జగదీశ్‌లు జోనల్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశం ధర్మం కోసం పాటుపడే బిజెపిని గెలిపించాలి

**గీతా ఫౌండేషన్ ఛైర్మన్ బి.యోగేష్‌ప్రభు**

నాంపల్లి, మే 7 ప్రభాతవార్త : భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని బిజెపి భారతదేశం, ధర్మం కోసం అహర్నిశలు పాటుపడుతూ దేశాన్ని అన్నిరంగాల్లో సమున్నతస్థానానికి తీసుకువెళుతూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెస్తుందని, దేశవ్యాప్తంగా పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గీతా ఫౌండేషన్ ఛైర్మన్ బైలూరు యోగేష్‌ప్రభు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మోదీ నాయకత్వంలో మరొక్కసారి దేశంలో బిజెపి అధికారంలోకి రావాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, గత పది సంవత్సరాలలో ఎక్కడా మత సంఘర్షణలు, స్కాముల జాడనే లేదన్నారు.

## రాహుల్ ప్రియాంకగాంధీ సేన రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షులుగా మహ్మద్ ఫయాజ్

బేగంపేట, మే 7, ప్రభాతవార్త : రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తానని,రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్) రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షులు మహ్మద్ ఫయాజ్ అన్నారు. ఫయాజ్ రాష్ట్ర మైనార్టీ విభాగానికి అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు ఆయన్ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బేగంపేట పాటిగడ్డలో పాటిగడ్డలో నూతనంగా ప్రారంభించిన కార్యాలయంలో మహ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షునిగా ఎంపిక చేసిన కేంద్ర కాంగ్రెస్ పార్టీ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానన్నారు. మహ్మద్ ఫయాజ్‌ను అభినందించిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుమార్, మల్లు శివరాం, మల్లు మధు, సనత్‌నగర్ నియోజకవర్గం ఏబ్లాక్, బీబ్లాక్ మాజీ అధ్యక్షులు షేక్ గౌస్, సలీంఖాన్, మహ్మద్‌అస్లాం, ఇబ్రహీంపటేల్, నాగేందర్‌రాజు, కల్పన, డాక్టర్‌అహ్మద్, రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసిలో చేరిక



ఐఎన్‌టియుసి వర్కింగ్ అధ్యక్షులు అదిల్ షరీఫ్ సమక్షంలో చేరిన జిహెచ్ఎంసి కార్మికులు

బేగంబజార్, మే 7 ప్రభాతవార్త: మహా నగర పాలక సంస్థ పరిధిలో వివిధ విభాగాలల్లో వి ధు లు ని ర్వ నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున్న జాతీయ ఐఎన్ టియుసి అధ్యక్షులుడాక్టర్ జి.సంజీవరెడ్డి సారథ్యంలో కార్యానిర్వాహక అధ్యక్షులు అదిల్‌షరీఫ్ ఆద్వర్యంలో జిహెచ్ఎంసి, చందానగర్, శేరిలింగపల్లి, ఎల్‌బినగర్, విధులను నిర్వహించే కార్మికులు ఐఎన్‌టియుసిలో చేరారు. ఈసందర్భంగా అదిల్‌షరీఫ్ మాట్లాడుతూ మహానగర పాలక సంస్థ విభాగంలో విధులను నిర్వహించే కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఐఎన్‌టియుసి ప్రతినిధులు గడ్డంజగదీష్, ఎ.రాజు, రఫీ, జియాయుద్దీన్, అశోక్, బి.పరుశురాం, సౌమ్య, మహేందర్, హబీబ్ వందలాదిమంది జిహెచ్ఎంసి కార్మికులు పాల్గొన్నారు.

## లెక్క ఉన్నా సీజ్ చేశారు

తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పద వాహనాలను నిలిపి, తనిఖీలు చేశారు. అవి బ్యాంకులకు నగదు చేరవేసే వాహనాలుగా పోలీసులు గుర్తించారు. కాగా ఆ రెండు వాహనాలను సోదా చేసిన పోలీసులు, వారు తరలిస్తున్న రూ.98 లక్షలకు సరైన పత్రా లు లేకపోవడంతో స్వాధీనం చేసుకున్నారు. తాము బ్యాంకులకు ఈ నగదుని చేరవేస్తున్నామని సిబ్బంది చెప్పినా వారివద్దనున్న క్యూఆర్ కోడ్ ఆధారాలు సరైనవి కావని పోలీసులు గుర్తించారు. మరోపక్క రంగారెడ్డి జిలా ఓఆర్ ఆర్‌పై ఎస్ఓటీ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా ఉన్న ఓ కారులో రూ.58.86 లక్షల నగదును గుర్తించారు. ఈ డబ్బుకు కూడా ఎటువంటి ఆధారాలూ చూపకపోవడంతో నగదును సీజ్ చేశారు. ఐతే పట్టుబడిన డబ్బు ఎవరిదై ఉంటుందనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ డబ్బుకు సరైన పత్రాలు చూపించని పక్షంలో ఆయా మొత్తాలను ఐటీ శాఖలో అప్పగిస్తామని పోలీసులు పేర్కొన్నారు. అలా పలు సందర్భాల్లో ఒకేరోజు తమ తనిఖీల్లో కోట్ల రూపాయల నగదు బయట పడిందని తెలిపారు. పోలింగ్ అయ్యేనాటికి భారీ ఎత్తున సరైన రికార్డులు లేని డబ్బు పట్టుబడవచ్చని పోలీసు అధికారులు చెబుతున్నారు. **ఎన్నికల కోడ్ పేరుతో సామాన్యులకు ఇక్కట్లు..** ఎన్నికల కోడ్ ప్రకారం ప్రజలు తమతో రూ.50 వేలకు పైగా డబ్బునె బయటకు తీస్కెళ్ళకూడదని నియమం ఉండడంతో పోలీసుల చర్యలకు సామాన్యులు ఇబ్బంది పడుతున్నారు. తమ తనిఖీల్లో భాగంగా చాలా వరకూ సరైన రికార్డులు, ఆధారాలూ లేని డబ్బుని సీజ్ చేస్తున్న పోలీసులు, ఎన్నికల నియమావళిలోని రూ.50వేల పరిధి అంశాన్ని పరిగణిస్తూ రసీదులున్నా గానీ డబ్బును సీజ్ చేస్తున్నారు. ఈ మేరకు తమ నగదు సీజ్ చేశారంటూ పోలీసులపైనే పలు స్టేషన్లలో వరుస ఫిర్యాదులు అందుతున్నాయి. ఇటీవలె రాచకొండ పోలీసులను ఆశ్రయించిన ఒక మహిళ రికార్డు సరిగ్గా ఉన్నా గానీ తన డబ్బు సీజ్ చేశారంటూ ఫిర్యాదు చేసింది. ఘట్‌కేసర్ ప్రాంతంలో తన బంగారం తాకట్టు పెట్టుకుని రూ.3.99 లక్షల నగదు తీసుకువెళ్తుండగా పోలీసులు పట్టు కుని సీజ్ చేశారంటూ ఆరోపించింది. తాను తాకట్టు రసీదు చూపించినా సరే ఖాతరు చేయకుండా పోలీసులు తన డబ్బు స్వాధీనం చేసుకోవడమేంటని, తన డబ్బు తనకి తిరిగి ఇప్పించవలసినదిగా ఫిర్యాదులో కోరింది. లోక్‌సభ ఎన్నికల నియమాల పేరుతో సామాన్యుల డబ్బులు సీజ్ చేసే హక్కు ఎవరిచ్చారంటూ డిమాండ్ చేసింది. రాచకొండ సిపి ఫిర్యాదు స్వీకరించారు. రసీదులన్నీ పరిశీలించి బాధితు రాలి డబ్బు ఆమెకు తిరిగి ఇప్పించే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## మంద కృష్ణమాదిగ తన స్వార్థం కోసం బిజెపికి మద్దతు

**దళిత నాయకుల ఆరోపణ**

సైఫాబాద్, మే 7 ప్రభాతవార్త:ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ తన స్వార్థం, కుటుంబ బతకడం కోసం గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగ జాతిని అడ్డంపెట్టుకుని, మతతత్వ పార్టీ బిజెపికి మద్దతు ఇస్తూ కోట్లు దండుకు న్నారని పలువురు దళిత నాయకులు ఆరోపించారు. ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలకు మద్దతు ఇచ్చారని వర్గీకరణ గురించి ఏనాడు మాట్లాడలేదని, ఇప్పుడు మంద కృష్ణమాదిగ చెపితే మాదిగలు వినే పరిస్థితి లేదని, అవసరమైతే ఆయన్ని మాదిగ జాతి నుంచి బహిష్క రిస్తామని నాయకులు హెచ్చరించారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టి-పిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్.ఆర్.మోహన్ ఆధ్వర్యంలో తెలంగాణ మాదిగ మేధావుల ఫోరం సమావేశంలో ఫోరం అధ్యక్షుడు అరెపల్లి రాజేందర్, ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, ఫోరం జాతీయ ఉపాధ్యక్షుడు సి.వి.ప్రసాద్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏర్పుల శ్రీహరి తదితరులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వర్గీకరణ ఎందుకు చేయలేదో కృష్ణమాదిగ సమాధానం చెప్పాలని, వర్గీకరణను ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. బిజెపి మళ్ళి అధికారంలోకి వస్తే మైనార్టీల రిజర్వేషన్‌లను రద్దు చేస్తామని బహిరంగంగా బిజెపి నాయకులు ప్రకటిస్తే కృష్ణమాదిగ ఎందుకు మాట్లాడటం లేదని, బిజెపికి మద్దతు ఇస్తున్న కృష్ణమాదిగ క్రైస్తవుడని, ఆయన కుమారుడు ఒక చర్చికి పాస్టర్‌గా పనిచేస్తున్నారని, దళిత ఉద్యమాలు చేస్తున్న చాలా మంది నాయకులు క్రైస్తవులేని, అలాంటప్పుడు బిజెపికి ఆయన మద్దతు ఇస్తున్నారని వారు నిలదీశారు. కేంద్రంలో సెక్యు లర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే దేశ ప్రజలకు సౌకర్యవంతమైన పాలన వస్తుందని, మాదిగ జాతి ఇండియా కూటమిని గెలిపించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

**పార్లమెంట్‌లో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ**

## బీసీ బిల్లు పెట్టకపోతే తిరుగుబాటు: ఆర్ కృష్ణయ్య

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బీసీ బిల్లు ఎట్టకపోతే తిరుగుబాటు తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. బీసీలంతా ఇక ఆగే పరిస్థితి కనిపించడం లేదని, రాజ్యాధికారం సాధించే దిశగా ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, బీసీ యువజన విభాగం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గుజ్జ సత్యం, నీల వెంకటేశ్, అనంతయ్య, గొరిగే మల్లేష్‌యాదవ్, బొయ్య గోపి, వేముల రామకృష్ణ, నందగోపాల్, రామ్‌చందర్ యాదవ్, పృథ్వీ గౌడ్, శ్రీనివాస్, లింగయ్యయాదవ్, శారదాదేవి, రమాదేవి, 22 బీసీ సంఘాలు, 72 కుల సంఘాలకు చెందిన నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 76 సంవత్సరాలు గడిచినా ఈ దేశంలో పేద బీసీ కులాలకు అన్ని రంగాల్లో సమాన వాటా లభించడం లేదని అన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం-బీసీలు బిచ్చగాళ్ళు కాదు వాటాదారులు, వీరి వాటా ఇవ్వకపోతే తిరుగుబాటు తప్పదని మరోసారి హెచ్చరించారు. భరతమాత ముద్దుబిడ్డలం మేము అని, అందరికి సమన్యాయం పాటించాలని కోరారు. రాజకీయ రంగంలో బీసీల ప్రాతినిధ్యం 14శాతం దాటలేదనే కేంద్రం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసిందని, కేంద్ర, రాష్ట్ర మంత్రివర్గంలో, లోకసభ, రాజ్యసభ, అసెంబ్లీ, కౌన్సిల్‌లో 75 సంవత్సరాల బీసీల ప్రాతినిధ్యం సర్వే చేసి లెక్కిస్తే 14శాతం దాటలేదంటే బీసీలకు ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంత అన్యాయం జరిగిందో తెలుస్తుందన్నారు.

## కంటోన్మెంట్‌లో కాంగ్రెస్‌కు ఓటమి తప్పదు: రావుల శ్రీధర్ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రావుల శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, మే 7 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఉప అసెంబ్లీ ఉప ఓడిపోతమ్మ భయంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసత్యప్రచారాలు, అబద్దాలు వల్లించుతున్నారని కంటోనె ్మంట్ బిఆర్ఎస్ ఎన్నికల ఇన్‌ఛార్జి రావుల శ్రీధర్ రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు మండిపడ్డారు. మంగళవారం బోయిన్‌పల్లిలో ఏర్పాటు విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీగా పనిచేసిన సిఎం రేవంత్ రెడ్డి కంటోన్మెంట్ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నా దానిలో అయితే రిక్రుట్ మెంట్ నోటిఫికేషన్ ఎప్పుడు ఇచ్చారని ప్రశ్నించారు. రక్షణ శాఖ భూములపై కేంద్రంతో చర్చించింది. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే రక్షణ శాఖ భూములపై కారిడర్ల నిర్మాణం, స్కైవేలపై బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. తరుచుగా పార్టీలు మారి వచ్చిన వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇస్తే. .. 30 యేండ్లుగా ప్రజా సేవలో ఉన్న సాయన్న కుమార్తె నివేదితకు బిఆర్ఎస్ టికెట్ ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. ఎన్ని కుట్రలు చేసిన కంటోన్మెంట్‌లో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. అదే విధంగా మల్కాజిగిరి ఎంపీ సీట్‌ను కూడా బిఆర్ఎస్ కైవసం చేసుకుటుందన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాసస్, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాధం, శ్యామ్ కుమార్, నళిని కిరణ్, అనితా ప్రభాకర్, మాజీ కార్పోరేటర్ ఆకులరూప, మోండా డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీరే జీవనాధారం.. దానిని కాపాడుకోవడం మన బాధ్యత



కోల రవీందర్ ముదిరాజును సత్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంబీపూర్‌రాజు

నిజాంపేట్, మే 7 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ కోసం అనునిత్యం తపిస్తూ ఇంకుడు గుంతలు తీయండి, వర్షపు నీటిని ఒడిసి పట్టండి అంటూ పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానంద తమ మద్దతును తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సూరారం కాలనీలో నిర్వహించిన ముఖ్య నాయకులు సమావేశానికి వెళ్తున్న సమయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానంద తారసపడిన పర్యావరణ పరిరక్షణ వాహనాన్ని ఆపి పర్యావరణ పరిరక్షకుడు కోల రవీందర్ ముదిరాజుకు తమ మద్దతుని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమృద్ధిగా నీరు, పచ్చదనం సకాలంలో వర్షాలతో పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సాధ్యమన్నారు. పర్యావరణ ప్రేమికులే కాకుండా ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఇందుకు అనుగుణంగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పర్యావరణ పరిరక్షణకై ప్రత్యేక నిధులు కేటాయించి పచ్చదనాన్ని పెంచామన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాలలో చురుకుగా పాల్గొనాలి





కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎస్.ఎ.హుదా, రిటైర్డ్ డిసిపి కె.బాబూరావు, కరస్పాండెంట్ ఖలీల్ ఉర్ రెహ్మాన్ తదితరులు

చార్మినార్, మే 7 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలోను చురుకుగా పాల్గొనాలని రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎస్.ఎ.హుదా అన్నారు. పాత బస్తీ కిల్వత్‌లోని ఉర్దూ మస్కాన్‌లో మంగళవారం ఇక్బాల్ ఉర్ రెహ్మాన్ మెమోరియల్ సోసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. పదివ తరగతి పరీక్షల్లో వివిధ సబ్జెక్టులలో పదికి పది జిపిఏ సాధించిన న్యూ మోడల్ హైస్కూల్ విద్యార్థులకు మెరిట్ అవార్డులను ఆయన ప్రధానం చేశారు. అనంతరం రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎస్.ఎ.హుదా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖారాలను అధిరోహిస్తారని తెలిపారు. ఎఎండబ్ల్యుఏ జాతీయ అధ్యక్షులు సయ్యద్ శంషాద్ ఖాద్రీ, రిటైర్డ్ డిసిపి కె.బాబూరావు, న్యూమోడల్ హైస్కూల్స్ కరస్పాండెంట్లు ఖలీల్ ఉల్ రెహ్మాన్ ,ఇక్బాల్ ఉర్ రెహ్మాన్, పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## రుణం తీర్చడానికి చైన్ స్నాచింగ్

అల్వాల్, మే 7 ప్రభాతవార్త: యువతీ యువకుడు ఇద్దరు విద్యార్థులు. రెండేళ్ళుగా గాడ ప్రేమలో మునిగి తేలుతున్నారు. ఖర్చులు కోసం మొబైల్ ఫైనాన్స్ యాప్‌లను ఆశ్రయించడం జరిగింది. రుణాన్ని తిరిగి చెల్లించే అవకాశం లేక చైన్ స్నాచర్‌లుగా మారారు. పోలీసులు వలలో చిక్కుకుని జైలు పాలయ్యారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జీడిమెట్ల చింతల్‌కు చెందిన వడ్డె సాయి తరుణ్(23) డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఇదే ప్రాంతానికి చెందిన అర్కతల సౌమ్య(19) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుండగా ఇరువురు ప్రేమికులు. ఖర్చులు కోసం చేసిన అప్పు తిరిగి చెల్లించడానికి అవకాశాలు కనిపించకపోవడంతో దొంగతనం చేయడానికి నిర్ణయించుకున్నారు. ఈ నెల 5వ తేదీన ఇరువురు మోటార్ సైకిల్ (యమహా ఆర్ 15)పై అల్వాల్ పరిసర ప్రాంతాలులో సంచరించారు. సాయంత్రం ఐదున్నర గంటలు సమయంలో అల్వాల్‌లో హిల్స్ రోడ్డు నెంబరు 12 వద్ద ఒంటరిగా వాకింగ్ చేస్తున్న సువర్ణ(59) కనిపించింది. బైక్‌పై వేగంగా ఆమె సమీపానికి వెళ్ళిన తరుణ్ మెడలోని మంగళసూత్రాన్ని తెంపుకుని బైక్‌పై పరారయ్యారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అల్వాల్ పోలీసులు సిసి ఫుటేజీలు ఇతర ఆధారాలుతో ఇరవై నాలుగు గంటలు లోపు చైన్ స్నాచర్‌ను పట్టుకున్నారు. మంగళవారం నిందితులు ఇద్దరిని కోర్టుకు రిమాండ్ చేశారు.

## చలనచిత్రసీమలో మరువలేని తెలుగు మాణిక్యాలు అక్కినేని ఆత్రేయ

**ఏపి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి**



అక్కినేని ఆత్రేయ స్మారక పురస్కారగ్రహీతలతో జస్టిస్ బి.శేషయశయనారెడ్డి

రవీంద్రభారతి, మే 7 ప్రభాతవార్త : చలనచిత్రసీమలో మరువలేని తెలుగు మాణిక్యాలు అక్కినేని, ఆత్రేయలని ఏపి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.శేషశయనారెడ్డి అన్నారు. ఏరంగంలో రాణించాలంటే ఏకాగ్రత, పట్టుదల ఆ రంగంపట్ల ఆసక్తి ఎంతో అవసరం, అందుకు నిదర్శనంగా నిలిచినవారే అక్కినేని నాగేశ్వరరావు, ఆచార్య ఆత్రేయలని ఆయన అన్నారు. నటనకు పాటకు అవినవ సంబంధముందని, నటుడి నటనతోనే పాట రచనకు గుర్తింపు వస్తుందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, సారిపల్లి కొండలరావుల సౌజన్యంతో యువకళావాహిని ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో మంగళవారం రాత్రి ప్రఖ్యాత నటుడు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి; ప్రముఖ గేయరచయిత ఆత్రేయ 102వ జయంతిలను పురస్కరించుకొని సారిపల్లి కొండలరావు సభాధ్యక్షతన సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ స్వాగతోపన్యాసంతో జరిగిన అక్కినేని ఆత్రేయ స్మారక పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ బి.శేషశయనరెడ్డి విశిష్ట అతిథులు ఎస్.వి.రామారావు, డా. మామిడి హరికృష్ణ, హమీద్ తదితరులతో కలిసి ప్రముఖ గీత రచయిత డా. సుద్దాల అశోక్‌తేజ, రచయిత డా. పి.రాజేంద్రకుమార్‌లను ఘనంగా సత్కరించి అక్కినేని ఆత్రేయ స్మారక పురస్కారాలను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు.

## సి.గాయత్రి శేఖర్‌కు 'అభినవ నాట్యమంజరి" బిరుదు ప్రదానం

చిక్కడపల్లి, మే7 ప్రభాతవార్త: శ్రీ శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో ప్రముఖ నర్తకి సి.గాయత్రి శేఖర్‌కు 'అభినవ నాట్యమంజరి" బిరుదు ప్రదానోత్సవ కార్యక్రమం 11న చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వహిస్తున్నట్లు అకాడమి అధినేత్రి శ్యామగాయత్రి వివరించారు. ముఖ్యఅతిథిగా జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి హాజరయ్యే ఈ సభకు అంతర్జాయ గానకళారత్న డాక్టర్ చింతలపూడి త్రినాథరావు అధ్యక్షత వహిస్తారని, శ్రీరామ సాంస్కృతిక సంస్థ అధినేత గోర్తి చంద్రశేఖర్, సంగీత గురువు వి.అన్నపూర్ణ, నాట్యగురువు జ్యోతిశేఖర్ తదితరులు పాల్గొంటారన్నారు.

## సివిల్స్ సర్వీసెస్ ర్యాంకర్లతో చర్చాగోష్ఠి

చిక్కడపల్లి, మే 7 ప్రభాతవార్త: సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఉత్తమ ఫలితాలను పొందవచ్చని ఆలిండియా సివిల్స్ సర్వీసెస్ ర్యాంకర్లు నవనీత్‌ఆనంద్, హర్షిత్ శ్రీవాత్సవ అభిప్రాయపడ్డారు. ఏ విధంగా సివిల్స్ పరీక్షల్లో ర్యాంకులను సాధించిన తీరును వెల్లడించేందుకుగాను ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని విజన్ ఐఎఎస్ అకాడమి ఆధ్వర్యంలో పోటీపరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థినీ విద్యార్థులో సివిల్స్ సర్వీసెస్ ర్యాంకర్లతో చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాంకర్లు నవనీత్‌ఆనంద్, హర్షిత్ శ్రీవాత్సవ మాట్లాడారు. ముఖ్యంగా ఆచరణాత్మకమైన అధ్యయనం, ప్రణాళిక, అభివృద్ధి చేయడానికి పోటీ పరీక్షలకు సంబంధించి ప్రిపరేషన్ ఉండాలన్నారు. ముఖ్యంగా పరీక్షలను విజయవంతంగా అధిగమించడానికి వ్యూహాలను అందిపుచ్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలను వారు నివృత్తి చేశారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి పలువురు బిజెపిలో చేరిక

**రాయపోల్ మే 7 ప్రభాతవార్త :** రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బిజెపిలో చేరారు. వారికి మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు రాజాగారి రాజా గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెరుకు రాజిరెడ్డి రెడ్డమైన గోపాల్, బిజెపి మండల జనరల్ సెక్రెటరీ నీల స్వామి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు నామసాని స్వామి, మంద లక్ష్మణ్, చంద్రం, నర్సింహాచారి, ప్రవీణ్, రెడ్డమైన కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పుల్‌కుర్తి బిఆర్ఎస్ నేతలు

**మనూర్, మే 7, ప్రభాతవార్త:** మండలంలోని పుల్‌కుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేతలు, మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ వార్డు సభ్యులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పుల్‌కుర్తి మాజీ ఎంపిటిసి సభ్యులు పోతుల సంగారెడ్డి, న్యాయవాది మారుతిరావుల సమక్షంలో మాజీ వార్డు సభ్యులు మేత్రి బాలయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు భూమయ్య, గ్రామ యువకులు మేత్రి నర్సింలు, మేత్రి జగదీష్, మేత్రి యాదయ్య, మేత్రి కృష్ణ, మేత్రి ప్రవీణ్, గాండ్ల పాండు, మేత్రి సురేష్, మేత్రి లింగయ్య, మేత్రి అనిల్, ర్యాకల శాంసన్‌లు కాంగ్రెస్‌లో చేరగా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పోతుల మైపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు మండలంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన

**మనూర్, మే 7,ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ఈ నెల 8వ తేదీన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మండలంలో పర్యటించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు విఠల్‌రావు పాటిల్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు రాయిపల్లి, ఉసిరకెపల్లి, ఇస్లాంపూర్, ధన్వార్, దూదిగొండ, తుమ్నూర్, ముగ్గంపూర్, రాణాపూర్, మైకోడ్ గ్రామాలలో పర్యటించనున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండి పర్యటనను జయవంతం చేయాలని విఠల్‌రావుపాటిల్ సూచించారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగస్తులు

**నర్సాపూర్, మే 7, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగ ఉపాధ్యాయులు మంగళవారం నర్సాపూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిదంగా ఎన్నికల్లో విధులునిర్వహించే ఉద్యోగ ఉపాధ్యాయులు బుధవారం సాయంత్రం లోగా నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు నర్సాపూర్ మండల విద్యాధికారి బుచ్యానాయక్,పిఆర్‌టియు టిస్ మండల ప్రధాన కార్యదర్శి సామ్యానాయక్, జిల్లా కార్యదర్శి ఎల్‌కె చందర్,మండల కార్యదర్శి ఇంతియాజ్ తదితరులు తమ ఓటు హక్కును పోస్టల్ ద్వార సద్వినియోగం చేసుకున్నారు.

## ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీ

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్**

**మెదక్ మున్సిపాలిటీ, మే 7 ప్రభాతవార్త:** పదేళ్లుగా అభివృద్ధిని విస్మరించి ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీని ఎన్నికల్లో గద్దెదించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ ప్రజలను కోరారు.ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో 12 లక్షల కోట్ల రూపాయలు వసూలు చేసి తెలంగాణ రాష్ట్రానికి నిధులు ఖర్చు చేయలేదన్నారు. కార్పొరేట్ల అప్పులను రద్దు చేయడం ద్వారా 16 లక్షల కోట్లను ఆదానీ, అంబానీలాంటి బడా కంపెనీలకు దోచిపెట్టారని ఆయన బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. అత్యుత్తమైన భారత రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను ఎత్తివేసేందుకు కుట్రచేస్తున్న మోడిని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గోరంగా ఓడించాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన ఈ భారత దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారి దేవుళ్ల పేరుతో ఓట్లను అడగడం సిగ్గుచేటన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తానని, బడా బాబులకు దోచిపెట్టారని, ప్రపంచబ్యాంకులో దాచుకున్న నల్లధనాన్ని స్వాధీనంచేసుకొని పేదలకు పంచుతామన్న హామీని మోడీ మరిచారన్నారు. నేటివరకు బీసీల జనగణన చేపట్టలేదని, ప్రజలు గ్రహించాలని కోరారు.

## బిఆర్ఎస్‌లో చేరిన యువకులు

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

**వెల్దుర్తి, మే 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీల యువకులు మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, అందుకు తాము ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన మహేష్, కృష్ణ, కిష్టయ్య, అభిలాష్, నరేష్, సత్తయ్య, నవీన్, శ్రీకాంత్, సింహాద్రి, రమేష్, వంశీ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి, బాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచి భారతమ్మ లక్ష్మీపతి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కొల్చారం, మే 7 ప్రభాతవార్త:** మండలంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మండలంలోని చిన్నఘనపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచి వడ్ల భారతమ్మ లక్ష్మీపతి బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్, జిల్లా మహిళా విభాగం నాయకురాలు సుహాసినిరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి రాజిరెడ్డి కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారతమ్మ లక్ష్మీపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితుడినై పార్టీలో చేరినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు

**నిజాంపేట(ఖేడ్), మే 7 ప్రభాతవార్త:** నిజాంపేట మండల పరిధిలోని నాగధర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు నాయకులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి సమక్షంలో గోలి రాములుసేట్, మశ్చేందర్, ఆరేటి భూమిరెడ్డి ముత్తు పాడి లక్ష్మరెడ్డి మ్యాదరి రాజు, చల్ల నర్సింహారెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరుకున్న తాజా మాజీ సర్పంచ్ రవిలా, మధుకర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాగధర్ మాజీ గ్రామ అధ్యక్షులు లక్ష్మగోండ, నాయకులు, మెకానిక్ సాయిలు పోతారాజ్ సాయిలు, పోతారాజ్ అబ్రాహం, రవి ప్రపుల్‌కుమార్, తదతరులు కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకుని కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్

**సంగారెడ్డి టౌన్, మే 7, ప్రభాతవార్త:** మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభుగౌడ్ మంగళవారం కాంగ్రెస్‌నాయకులు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు మాజీ వైఎస్ఆర్పి మహిళా అధ్యక్షురాలు భారతిరెడ్డి, తెలంంగాణ ఉద్యమకారులు రమేష్‌బాబు, జ్ఞానేశ్వర్ సుధాకర్‌గౌడ్, వెంకటేశంగుప్తా, బి.మనోహర్,యాదగిరి, కిషన్, రాములు, వాజిద్, ఎండి ఖాన్, ఎండి బాబ, సుభాష్, కొండల్, మల్లేశ్ యాదవ్, శ్రీదేవి, శ్రీనివాస్, ఎంఇ యాకూబ్, రాజేష్, గణేష్, నాగేష్, నారాయణ, శ్రీనివాస్‌గౌడ్, రమేష్ గౌడ్, జిల్లా బిసి సంఘం కార్యదర్శి శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, రాములు, జగదీష్, నిర్మల, ధనుంజయ,అశోక్ రాజ్, వెంకట్‌రామలు, కిష్టయ్య తదితరులు పట్టణంలో డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలజయప్రకాశ్‌రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రభుగౌడ్, అనుచరులకు నిర్మల జగ్గారెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర మంజీరా రైతు సమైఖ్య అధ్యక్షులు తుమ్మలపల్లి పృథ్వీరాజ్, పిఎమ్ఆర్ యువసేన నాయకులు నల్ల సాయి కిరణ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**రాచకొండ టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డిసిపి నంద్యాల నరసింహారెడ్డి**

**రామాయంపేట, మే7, ప్రభాతవార్త :** పార్లమెంటు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాచకొండ టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి సూచించారు. సమాజంలో అందరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలట్ కేంద్రంలో ఆయన తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎన్నికల సంఘం అధికారులు పోస్టల్ బ్యాలెట్ కేంద్రంను ఏర్పాటు చేయగా, చాలామంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# రాష్ట్రంలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్న బిఆర్ఎస్

**మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**



మాట్లాడుతున్న మదన్‌రెడ్డి

**నర్సాపూర్ మే, 7. ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ ఎన్నికలు ధనవంతుడికి, పేదవాడికి మధ్య జరుగుతున్న యుద్ధం అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయినంత మాత్రాన ఇతర పార్టీలపై దుష్ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలుచేయడంలో నిజంలేదని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామాల్లో సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటివరకు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఒక్కొక్క సర్పంచ్‌కి సుమారు 10 లక్షల వరకు పెండింగ్ బకాయిలున్నాయని వివరించారు. దీనికి కారణం బిఆర్ఎస్ పార్టీయేనని గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఎవరిని బలవంతంగా కాంగ్రెస్ పార్టీలోకి తీసుకురావడం లేదని గతంలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా ఉన్నందున తన అనుచరవర్గం స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వానికి 85 మంది ఎమ్మెల్యేలున్నా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి ఒక్కో ఎమ్మెల్యేకు 30 కోట్లు చొప్పున ఇచ్చి 15 మంది ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 9 న నర్సాపూర్ పట్టణంలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ రాహుల్‌గాంధీ హాజరుకానున్న భారీ బహిరంగ సభకు లక్షమంది జనాలతో సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నాలుగు నియోజక వర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ కుటంభ సభ్యులు మధ్యాహ్నం 3 గంటల సమయం వరకు సభా స్థలానికి చేరుకొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ ఎంపి కె.సురేశ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి, మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లేషం, మాజీ జడ్‌పిటీసి శ్రీనివాస్‌గుప్త, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, హంసీబాయి, మణిదీప్, మాజీ ఎంపిపి శ్రీనివాస్ గౌడ్, రశీద్,అల్తాఫ్ పాల్గొన్నారు.

# పోలీసుల పేరుతో డబ్బులు వసూలు చేసిన వ్యక్తి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న మెదక్ పట్టణ సీఐ దిలీప్

**మెదక్ మున్సిపాలిటీ, మే7 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి తమ్ముడు నాకు తెలుసు, ఎమ్మెల్యే వెంటే ఉంటానని పోలీసుల పేరు చెప్పి బెదిరించి ఇసుక, ఇతర వ్యాపారులనుండి డబ్బులు వసూలు చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మెదక్ పట్టణ సీఐ దిలీప్ తెలిపారు. మెదక్ పట్టణం ఇందిరాపురి కాలనీలో నివాసం ఉంటే ఆముద రఘు పోలీసుల పేరు చెప్పి మెదక్‌లో ఇసుక, ఇతర వ్యాపారాలు చేసుకునే వారిని బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డి తెలుసని, అతడి తమ్ముడితో మంచి సంబంధాలు ఉన్నట్లు వ్యాపారులతో చెప్పినట్లు తెలిపారు. ఎమ్మెల్యే తన వెంట ఉన్నాడని వ్యాపారులను బెదిరిస్తూ వారి వాహనాలను వెంబడించే వాడన్నారు. లాఠీ పట్టుకొని బెదిరిస్తూ దౌర్జన్యాలు చేసినట్లు చెప్పారు. ఇసుక దందా చేయవద్దని బెదిరిస్తూ ఉన్నతాధికారుల నెంబర్స్ సేకరించి సొంతగా వాట్సాప్ గ్రూప్ తయారు చేసి వారి పేర్లు చెబుతూ, వాటికి ఫోన్ చేస్తున్నట్లు నటిస్తూ వారి పేర్లతో డబ్బులు దోపిడీ చేసినట్లు వివరించారు. ఇసుక, ఇతర వ్యాపారులు చెప్పినట్టు వినకపోతే వ్యాపారం ముగించివేస్తానని బెదిరించే వాడని అన్నారు. పలు ప్రభుత్వ కార్యాలయాల్లోకి ప్రవేశిస్తూ వారిపై అజమాయిషీ చేస్తూ డబ్బులు దోపిడీ చేశాడని తెలిపారు. అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ వారిని తనదారికి అడ్డురాకుండా చూసుకునేవాడని చెప్పారు. రఘుపై గతంలో అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేప్ కేసు ఉందని, అలాగే హావేళిఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో ఒక దోపిడీ కేసు, మెదక్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏడు కేసులు ఉన్నాయని తెలిపారు. పోలీస్ పేరు చెప్పుకొని పోలీసుగా నటిస్తూ దౌర్జన్యం చేసి దోపిడీ చేస్తూ పట్టుబడగా అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.



మాట్లాడుతున్న ఆబ్కారి శాఖ డిప్యూటీ కమీషనర్ హరికిషన్

## ఆబ్కారి ఆధ్వర్యంలో 1557 కేసులు నమోదు

**-ఆబ్కారి శాఖ డిప్యూటీ కమిషనర్ హరికిషన్**

**నారాయణఖేడ్ టౌన్, మే 7, ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక ఇప్పటి వరకు మెదక్ జిల్లాలో 8.89 కోట్ల విలువైన అక్రమ మద్యం, కల్లు, నాటుసారా, గంజాయిని స్వాధీనం చేసుకుని 1557 కేసులు నమోదు చేసి 683 మందిని అరెస్టు చేసినట్లు ఆబ్కారి శాఖ డిప్యూటీ కమీషనర్ హరికిషన్ తెలిపారు. మంగళవార నారాయణఖేడ్ ఆబ్కారి సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆబ్కారి శాఖ డిప్యూటీ కమీషనర్ హరికిషన్ మాట్లాడుతూ పటాన్‌చెరులో 9,23 కోట్ల విలువ చేసే ఎంఎంసీ మత్తు పదార్థాన్ని సీజ్ చేసినట్లు గుర్తుచేశారు. ఎన్నికల నేపద్యంలో పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రాష్ట్రంలోకి తరలిరావకుండా జహీరాబాద్ పరిధిలో 5, నారాయణఖేడ్ పరిధిలో 4 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. నారాయణఖేడ్ మద్యం దుకాణదారులు నిబధనలు అతిక్రమించి రాత్రి 10 దాటాక మద్యం విక్రయిస్తే, గొలుసు దుకాణాలకు సరఫరా, గొలుసు దుకాణాల నిర్వహణను అరికట్టడానికి ఎన్ఫోర్సుమెంట్‌ను పంపి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఆబ్కారి సూపరింటిండెంట్ డాక్టర్ నవీన్‌చందర్, సిఐ రఘునాథరెడ్డ ఎస్ఐలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

**కడ్తాల్, మే 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో పేకాట ఆడుతున్న 14 మందిని అరెస్టుచేసి ఆమన్‌గల్ కోర్టులో హాజరు పరిచినట్లు ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. ఆర్గనైజర్ సంతోష్‌తోపాటు హైదరాబాద్‌కు చెందిన 18 మంది ఉన్నారు. వీరికి పేకాట ఆడటానికి షెల్టర్ ఇచ్చిన మైసిగండి గ్రామానికి చెందిన వినోద్‌పై కూడా కేసు నమోదు చేశారు. వీరివద్ద ఉన్న మూడు ఫోర్‌వీలర్ వాహనాలను ఒక హోండాయాక్టివా, 14 సెల్‌ఫోన్లు, రూ.1,02.600లు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సిద్దిపేట పోలీసులు స్వాధీనం చేసుకున్న సిగరెటు డబ్బాలు

## ట్యాక్స్ చెల్లించకుండా విక్రయిస్తున్న సిగరెట్లు

**స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు**


**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లిచకుండా విక్రయిస్తున్న సిగరెట్ డబ్బాలను సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులు వన్‌టౌన్, టూ టౌన్ పోలీసులతో కలిసి మంగళవారం దాడిచేసి పట్టుకున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండు సమీపంలో హరిహరా స్టోర్స్, నర్సాపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద కిరాణా దుకాణం లక్ష్మీస్టోర్‌లలో ప్రభుత్వానికి ఎలాంటి టాక్సీ కట్టకుండా సిగరెట్ డబా ్బలు ఎక్కడ నుండో తక్కువ రేటుకు తీసుకొని వచ్చి ఎక్కువ రేటుకు అమ్ముచు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు సిగరెట్లు అమ్ముతున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్, వన్ టౌన్, టూ టౌన్ పోలీసులు వెళ్లి దాడి చేశారు. దాడిలో రూ.1.30,000 విలువ గల సిగరెట్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కుళ్లిపోయిన గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**న్యాల్‌కల్, మే 7, ప్రభాతవార్త:** పోలీసు ఠాణా పరిధిలోని న్యామతాబాద్ గ్రామ శివారులో కర్ణం వాగు గుంతలో సర్వే నంబర్ 14లో గుర్తు తెలియని యువకుడి శవాన్ని (30-35 వయసు) కనుగొన్నట్లు ఎస్ఐ రామనాయుడు తెలిపారు. ఎస్ఐ రామనాయుడు కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామశివరులో శవం పడిన్నట్లు గుర్తించిన గ్రామస్థులు విషయాన్ని పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించగా మృతదేహానికి కుడి చేతికి కడియం ఉందని, ఒంటిపై తెలుపు రంగు టీ షర్టు ఉందని, టీ షర్టుపై న్యూ లుక్ ఒరిజినల్ అని అంగ్ల ఆక్షరాలు ఉన్నాయని, బ్లూ జీన్స్ ప్యాంట ధరించి ఉందన్నారు. మూడు రోజుల క్రితం యువకుడి మృతి చెంది ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు.

# ఇండియా కూటమికి సిపిఐ మద్దతు ఇవ్వాలని నిర్ణయం

**ఏఐటీయూసీ మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి అంకిరెడ్డి రాజిరెడ్డి**




మాట్లాడుతున్న అంకిరెడ్డి రాజిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, మే7 ప్రభాతవార్త:** ఏఐటీయూసీ ఉమ్మడి మెదక్ జిల్లా కార్యవర్గ సమావేశం మెదక్ పట్టణంలోని ఏఐటీయూసీ మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి అంకిరెడ్డి రాజిరెడ్డి అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ పార్టీ ఇండియా కూటమికి మద్దతు తెలపడం జరిగింది. ఇందులో భాగంగా మెదక్ నియోజకవర్గ పరిధిలో గల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సీపీఐ, ప్రజా సంఘాలపై ఏఐటీయూసీ మద్దతు తెలపాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని కలిసి మద్దతు తెలపాలని నామినేషన్ వేసిన రోజు నుండి నేటి వరకు ఉమ్మడి జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు, కార్యదర్శులు పలుమార్లు ప్రయత్నం చేసినప్పటికీ మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జిలు, ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, పార్టీ నాయకులు ఇంత వరకు స్పందించలేదని, ఈ విషయం మెదక్ సిపిఐ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు, కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాబోయే రెండు రోజుల్లో మరొకసారి సమావేశం ఏర్పటు చేసుకొని తగిన కార్యాచరణ నిర్వహించుకోవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు ఆది గంగారెడ్డి, మెదక్ జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు దొంతి కేశవులు, ప్రధాన కార్యదర్శి పానుగంటి నందం, బీడీ కార్మిక సంఘం అధ్యక్షులు అయ్యావారి లక్ష్మణ్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు అయ్యావారి విష్ణు, హమాలి కార్మిక సంఘం భిక్షపతి, జైపాల్, కృష్ణ, సంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, కార్యదర్శి ఏఐటీయూసీ వెంకటరాజ్యం తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రిని రేవంత్‌రెడ్డిని కలిసిన నర్సాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ రవూఫ్

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన రవూఫ్

**నర్సాపూర్, మే 7, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మంగళవారం నర్సాపూర్ పట్టణానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ రవూఫ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రవూఫ్ సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఈ సందర్బంగా తెలియజేయడం జరిగింది.

## ఎర్రబొగడలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**నాగల్‌గిద్ద, మే 7, ప్రభాతవార్త:** మండలంలోని ఎర్రబొగడ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి జన్మదినవేడుకలను పార్టీ కార్యకర్తల మధ్య ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌ను మాజీ ఎమ్మెల్యే కట్ చేయగా నాయకులు హ్యాపీ బర్త్‌డే చెప్పి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పండరి, ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయ్‌కుమార్, నాయకులు నందుపాటిల్,ప్రహ్లాద్, లక్ష్మన్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో...**

**నారాయణఖేడ్ టౌన్, మ 7, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం పట్టణంలో తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్‌ను భూపాల్‌రెడ్డి కట్ చేయడం నాయకులు హ్యాపీ బర్త్ చెప్పి జన్మదిన శుభాకాంక్షలు తలిపారు. ఈ సందర్బంగా పార్టీ నాయకులు భూపాల్‌రెడ్డిని శాలువాలతో సత్కరించారు.

## విందు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**నిజాంపేట (ఖేడ్), మే 7 ప్రభాతవార్త:** నిజాంపేట మండలం బాల్కన్ చెల్క తండాలో జరిగిన ముడ్ చందర్‌నాయక్ విందు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు జడ్పీటీసీ నర్సింహారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, ఎంపీటీసీ కిషన్‌నాయక్, రూప్‌సింగ్, పాండ్యానాయక్, దేవిసింగ్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్ మే 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరానగర్ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త నర్సింలు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ వెంకటనర్సింహారెడ్డి బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నర్సింలు మృతి చెందడం చాలా బాధకరమన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి తమ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన తాను అండగా ఉన్నానని, రాబోయే రోజుల్లో కూడా గ్రామ ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు

## పార్టీలో చేరికలు

**కంగ్టి, మే 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్తి బీబీపటేల్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం కంగ్టిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి, రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి జనవాడే సంగప్ప ఆధ్వర్యంలో సుమారు కొంత మంది 8 మంది తాజా మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు తదితరులు బిజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి బీబీపటేల్ బిజేపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు సర్దార్ తండా, రాజేందర్, చాప్టా సర్పంచ్ బస్వరాజ్, నాగూర్ కె ఈరప్ప, జంగి సంతోష్‌లు తమ కార్యకర్తలతో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూపి తాము పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో బిజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సిఎం రేవంత్ రెడ్డి

**నందిగామ, మే 7 ప్రభాతవార్త :** ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకొని, అందరికీ అన్నం పంచే రైతు, ఎద్దు యవసం బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మి రైతుబంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లోకి రూ.2 వేల కోట్లు నిధులు విడుదల చేసిన సిఎం రేవంత్ రెడ్డికి మంగళవారం నందిగామ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జీ జిల్లెల్ల బాల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలకు పరిహారం కింద నేరుగా రైతు ఖాతాలోకి జమచేశారని సిఎం రేవంత్‌రెడ్డిని రైతులు,ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు.రైతు సుభిక్షంగాఉంటేనే దేశం అన్నిరంగాల్లో అభి వృద్ధి సాధిస్తుందని నమ్మిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని కితాబిచ్చారు.

## క్వారీ గుంతలో పడి బిటెక్ విద్యార్థి గల్లంతు

**ఘట్‌కేసర్ రూరల్, మే 7, ప్రభాతవార్త:** క్వారీ గుంతలో పడి బీటెక్ విద్యార్థి గల్లంతు అయిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. సంఘటన వివరాలు పోచారం ఐటీసీ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని ఏలూరుకు చెందిన యశ్వంత్ ( 19 ) కొర్రెముల పరిధిలోని సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల లో బీటెక్ ఫస్టియర్ చదువుతూ నారపల్లిలోని హాస్టల్‌లో నివాసం ఉంటున్నాడు. యశ్వంత్ మరో ఇద్దరు స్నేహితులతో కలిసి అన్నోజి గూడలోని ఔటర్ టోల్‌ప్లాజా వద్ద క్వారీ గుంతలోకి సెల్ఫీ ఫోటోల కొరకు దిగారు. ఫోటోలు దిగుతూ యశ్వంత్ క్వారీ గుంతలో నీట మునిగినట్లు పోలీసులు తెలిపారు. తోటి స్నేహితులు ఇచ్చిన సమా చారం మేరకు పోలీసులు రంగప్రవేశం చేసి నీట మునిగిన విద్యార్థి కొరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఆచూకీ లభ్యం కాకపోవ డంతో ఎన్టీఆర్ఎఫ్ బృందాన్ని రప్పించి నీట మునిగిన విద్యార్థి కొరకు గాలింపు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోచారం ఐటీసీ పోలీసులు తెలిపారు.

## భారీ వర్షం

**ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. తీవ్రమైన ఎండలు, ఉక్కపోత, వడగాలులతో అల్లాడిపో తున్న జనాలకు వర్షంతో ఉపశమనం కలిగింది. ఇటీవల ఎండలు మండిపోగా ఉపరితల ద్రోణి ప్రభావంతో సాయంత్రం 5 గంటల నుంచి ఈదురుగాలులు వీచి ఒక్కసారిగా నల్లని మేఘాలు కల్ముకొని వాతావరణం మారిపోయి వర్షం కురిసింది. భారీ వర్షంతో ఎండల వేడిమి నుంచి ప్రజలు ఊరట చెందగా తరచుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, బొక్కోనిగూడ, ఘణాపూర్, ఎదులా బాద్, మర్రిపల్లిగూడ, మాదారం, పోతరాజుగూడెం, జోడిమెట్ల, చౌదరిగూడ, వెంకటాపూర్ తదితర గ్రామాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడింది. గంట కు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తూ వర్షం కురుస్తుండటంతో ఉష్ణోగ్రత తగ్గే అవకాశం ఉంది.

**PUBLIC NOTICE**

The general public are informed that my client Mr. Linga Rohit Kumar S/o. L. Hari Kumar, Aged 37 yrs. Occ: Business, R/o. Plot No. 49, Road No.4, Balaji Nagar Colony, Mohan Nagar, Kothapet, Saroornagar, R.R. Dist. T.S. is intending to purchase Schedule A and B properties from the owners and posessors and entered into agreement of sale with Smt. Gudupally Lalitha W/o. Gudupally Prasnth Aged about 51 yrs. Occ: House wife, R/o. H.No. 3-56, Satwar (V), Zaheerabad (M), Sanga Reddy Dist. T.S. owner of schedule A property and Mr. Vadla Srikanth S/o. Vadla Badranna Aged about 34 yrs. Occ: Agriculture, R/o. H.No. 2-75, owner of Schedule B Property and paid substantial amounts to both of them as taken advance and part sale consideration. Both the schedules A and B are bounded by boundaries as noted below:

**SCHEDULE A**

Agricultural land Sy.No. 228/E1, admeasuring 0.19 Gts. situated at Satwar (V), Zaheerabad (M), Sanga Reddy Dist. T.S. bounded by: North: Agricultural land of Vendee Linga Rohit Kumar, South: Agricultural land of Chakali Bichamma, East: Agricultural land of Chakali Prabhu, West: Agricultural land of Vadla Srikanth.


**SCHEDULE B**

Agriculrual land Sy. No. 228/E1 admeasuring 0-19 Gts. situated at Satwar (V), Zaheerabad (M), Sanga Reddy Dist. T.S bounded by: North: Agricultural land of Vendee Linga Rohit Kumar, South: Agricultural land ofChakali Bichamma, East: Agricultural land of Gudupally Lalitha, West: Road.

If any person / s are having any right , title and interest over both A and B schedule of property may approach the under signed within 10 days from the date of publication of this notice with documentary evidence, failing which my client with proceed further for registration of sale of deeds of both A and B schedule of properties. Later, no claims shall have entertained and such claims shall be treated waived off.

Sd/- **Pannala Mohan Reddy,** Advocate
H.No.2-103, Kuntloor (Via), Hayathnagar, R.R. Dist – 501505. Ph: 9849669252
Date: 07-05-2024

# మండేమంటల మీద వర్షధార




నగరంలో వాతావరణం ఒక్కసారిగా మారింది. మండువేసవిలో భారీ వర్షం ముంచెత్తింది. ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో ఈదురు గాలులు, వడగండ్ల వానతో భారీ వర్షం కురిసింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచాయి. అకస్మాత్తుగా కమ్ముకున్న మేఘాలు, ఈదురు గాలులతో రాజధానిపై వర్షం విరుచుకుపడింది. పలు చోట్ల ఇళ్లలోకి నీరు చేరి సామాగ్రి తడిచిపోయింది. కొన్ని రోజులుగా మండే ఎండలతో ఇబ్బంది పడిన జనం..వరుణిడి రాక ఉపశమనం కలిగించింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో వేసవి తాపం నుంచి ప్రజలకు ఊరట కలిగింది. మంగళవారం ఉదయం ఒక మోస్తరు వర్షం కురవగా సాయంత్రం దాదాపు గంట సేపు వర్షం కురవడంతో రహదారులు జలమయం కాగా, డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి.

- ✦ మండుటెండల్లో విరుచుకుపడిన వర్షం
- ✦ ఉరుములు, మెరుపులతో భారీ వర్షం
- ✦ కూలిన చెట్లు, తెగిపడ్డ విద్యుత్ తీగలు
- ✦ నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ జామ్







బేగంపేట, ఎల్‌బినగర్, లోయర్ ట్యాంకుబండ్ ప్రాంతాలలో వర్షానికి రోడ్లమీదికి వచ్చిన వరద నీరు



హైదరాబాద్, మే 7 ప్రభాతవార్త : నగరంలోని శేరిలింగంపల్లి, సికింద్రాబాద్, మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, చిలకలగూడ, అల్వాల్, ప్యారడైజ్, ప్యాట్నీ, ఎల్బీనగర్, కాప్రా, సుచిత్ర, జీడిమెట్ల, మలక్‌పేట, ఎర్రగడ్డ, అమీర్‌పేట, యూసుఫ్‌గూడ, ముషీరాబాద్, చిక్కడపల్లి, అంబర్‌పేట, నల్లకుంట, రామంతాపూర్, తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ బోడుప్పల్,కుత్బుల్లాపూర్ మియాపూర్, చందానగర్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, బాలానగర్, ఫతేనగర్, సనత్ నగర్, జీడిమెట్ల, చింతల్, షాపూర్‌నగర్,బాచుపల్లి, బహదూర్‌పల్లి, పేట్‌బషీర్‌బాగ్, నిజాంపేట్, గచ్చిబౌలి, రాయదుర్గం, చందానగర్, మూసాపేట్, బహదూర్‌పురా, ఫలక్‌నుమా తదితర ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రోడ్లపైకి వరదనీరు భారీగా చేరింది.దీంతో వర్షంతో రోడ్లపై వాహనదారులు అవస్థలు పడ్డారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈదురుగాలుల వల్ల ముందున్నది కనిపించక వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాల్సి వచ్చింది. రోడ్లపై నీరు నిల్వడంతో ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. దాదాపు గంటకు పైగా వర్షం కురవడంతో రహదారులు జలమయం కాగా డ్రైనేజీలు పొంగిపొర్లాయి. పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దాదాపు అన్ని మార్గాల్లోనూ ట్రాఫిక్ నిలిచిపోయింది.ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వందలాది వాహనాలు ఆగిపోయాయి. ఈదురుగాలులతో కూడిన వర్షంతో విద్యుత్ సరఫరా బంద్ అయ్యింది. పలుచోట్ల రోడ్లపై చెట్లు విరిగిపడ్డాయి. ఈదురుగాలి తీవ్రతకు రోడ్లపై ఉన్న చిన్న చిన్న దుకాణాలపై ఉన్న కవర్లు ఎగిరిపోయాయి. మరోవైపు మూడు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

### వినూత్న రీతిలో ఎమ్మార్పీఎస్ ప్రచారం

కంటోన్మెంట్, మే 7 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్లమెంట్, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు కమలం పువ్వుకు ఓటు వేయాలని కోరుతూ కంటోన్మెంట్ ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి ఇటుక శ్రీకిషన్ ఆధ్వర్యంలో మంగళవారం బోయిన్‌పల్లి బాలంరాయి, తాడ్‌బండ్ పరిసర ప్రాంతాల్లో వినూత్న రీతిలో ఓటర్ల కాళ్లు మొక్కుతో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్, రొట్టెల సునీల్ మాదిగ, బ్యాగరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తాళ్లపాక అన్నమాచార్యులవారి జయంతి వేడుకలు

చిక్కడపల్లి,మే 7 ప్రభాతవార్త: పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులవారి జయంతి సందర్భంగా శ్రీసాయి శృతి సంగీత అకాడమి ఆధ్వర్యంలో 'సామూహిక సంకీర్తన చేస్తూ నృత్యరూపకల్పన' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు అకాడమి ప్రిన్సిపాల్ గౌరీభట్ల లక్ష్మణమూర్తి, డైరెక్టర్ వసుధామూర్తి వివరించారు. 100 మందికిపైగా అకాడమి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, అన్నమయ్య పాటలపై శాలిని అమరనేని, కనక హర్షిణి కూచిపూడి నృత్యరూపకల్పన ఉంటుందన్నారు. కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ సినీనటులు కె.వి.ప్రదీప్ హాజరవుతారని, సాఫ్ట్‌స్కిల్ యాంకర్ సరస్వతి ప్రదీప్, నర్తకీ ఆశ్రిత వేములగంటి సంగీత దర్శకులు జోశ్యభట్ల తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమం మాదాపూర్‌లోని శిల్పారామం అంబి థియేటర్‌లో జరుగుతుందని, వర్ధమాన గాయనీ నందిని, కీబోర్డు ప్లేయర్ యామిని ఈవెంట్ మేనేజర్లుగా ఉంటారని వివరించారు.



## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన ఐఏఎస్ ప్రియాంక శుక్ల

నిజాంపేట్, మే 7 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సెగ్మెంట్ పరిధిలో మల్కాజగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో భాగంగా జెడ్‌పిహెచ్‌ఎస్, గురుమూర్తి నగర్, జెడ్‌పిహెచ్‌ఎస్ నిజాంపేట్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను, లొయోల జూనియర్ కాలేజీ, ఆల్వాల్ నందు స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ అండ్ రెసెషన్ సెంటర్స్‌ను మంగళవారం డా.ప్రియాంక శుక్ల ఐఏఎస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పులి సైదులు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ వి.నర్సింలు, ఈఆర్‌ఓ కుత్బల్లాపూర్ నియోజకవర్గం సెగ్మెంట్ కుత్బుల్లాపూర్, గండిమైసమ్మ, బాచుపల్లి తహశీల్దార్లు పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని మహిళ మృతి



మృతి చెందిన సరస్వతి

కొంపల్లి, మే 7, ప్రభాతవార్త : ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బహదూర్‌పల్లి వాస్తవ్యులు యాదగిరి అతని భార్య సరస్వతి ఏపీ 28 బిఎఫ్ 8108పై ద్విచక్ర వాహనంపై మాధ్యాహ్నం 12:10 గంటలకు మైసమ్మగూడకు 100 మీటర్ల దూరంలో బహదూర్ పల్లి నుండి మైసమ్మగూడ వైపు అతివేగంగా వెళ్తున్న సమయంలో గుంత అడ్డురావడంతో ఆ గుంతను తప్పించే క్రమంలో అదుపుతప్పి రోడ్డుపై పడడంతో సరస్వతికి తీవ్ర గాయాలు కాగా, ఆమెను వెంటనే సురక్ష హాస్పిటల్‌కు తరలించగా డాక్టర్లు పరీక్షించి అప్పటికే మరణించినట్లు తెలిపారు. పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## 3వ సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యం

### బిజెవైఎం జాతీయ అధ్యక్షుడు తేజశ్రీ సూర్య

కంటోన్మెంట్, మే 7 ప్రభాతవార్త: మహిళలపై అఘాయిత్యాలు జరిగితే ఎన్డీయే ప్రభుత్వం సహించదని, ఎన్డీయే 3వ సారి అధికారంలోకి వస్తుందని బిజెవైఎం జాతీయ అధ్యక్షుడు తేజశ్రీ సూర్య తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లో బిజెవైఎం అధికార ప్రతినిధి మల్కయ. శశ్వీ ఆధ్వర్యంలో ఏర్పాటు మేధావుల సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అవినీతి, ఉగ్రవాద రహిత దేశంగా ప్రధాని మోదీ కృషి గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేత మల్క కొమురయ్య, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్‌లో ఏపి ఎన్నికల వేడి

- ఓటర్లను సొంతూళ్లకు రప్పించేందుకు నేతల కసరత్తు
- ప్రత్యేక టీంల ద్వారా ఆత్మీయ సమ్మేళనాల ఏర్పాటు
- మందు-విందుతో ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం
- వాహనాలు ఏర్పాటు చేసి ఓటర్లను తరలించేందుకు చర్యలు



హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త: గ్రేటర్ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలకంటే ఏపీ ఎన్నికల వేడి అధికంగా ఉంది. ఎవరినోట విన్నా ఏపీ ఎన్నికల గురించే చర్చ జరుగుతుంది. దీంతో అక్కడ బరిలో నిలిచిన అభ్యర్థులు సైతం హైదరాబబాద్‌లో ఉన్న తమ ఓటర్లపై దృష్టిపెట్టారు. ఈనేపథ్యంలో హైదరాబాద్‌లో ఏపీ సెటిలర్లు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో సందడి నెలకొంది. అభ్యర్థులు సైతం ప్రత్యేకంగా ఇంచార్జ్‌లను నియమించుకుని ఆత్మీయసమ్మేళనాలు, కులసంఘూల సమావేశాలు నిర్వహిస్తున్నారు. వారి యోగక్షేమాలు అడిగి తమకే ఓటు శేయాలని అభ్యర్థిస్తున్నారు. అలాగే వారికి మందు-విందుతో పసందైన భోజనం ఏర్పాటు చేస్తున్నారు. ఈనేపథ్యంలో సెటిలర్లు ఎక్కువగా ఉండే శివారు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి సందడికంటే.. వైసిపి, టిడిపి కూటమికి సంబంధించిన వ్యక్తులదే హడావిడి కనబడుతుంది. ఇటీవల ఏపిలోని ఓ నియోజకవర్గానికి చెందదిన ఓటర్లకు కొంపల్లి సమీపంలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టిడిపి, జనసేన పార్టీల నేతలు హాజరై కూటమికి ఓటువేసి గెలిపించాలంటూ ఓటర్లను కోరారు. ఈ సమావేశంలో పెద్దఎత్తున యువత పాల్గొనడంతో అభ్యర్థుల్లో ఎనలేని ఉత్సాహం వచ్చినట్లు తెలిసింది. సమావేశం అనంతరం వారికి మందు, విందు ఏర్పాటు చేశారు.అ లాగే కర్నూల్‌కు చెందిన ఓవైసిపి అభ్యర్థి సైతం నగరంలో నివాసం ఉంటున్న తన నియోజకవర్గ ఓటర్లకు ప్రముఖ హోటల్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. తమ అనుచరుల ద్వారా వారికి కావాల్సిన అన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇలా గత రెండువారాలుగా నగరంలోని కూకట్‌పల్లి, మియాపూర్, చందా నగర్, కొంపల్లి, ఎల్బీనగర్, వనస్థలిపురం లాంటి ప్రాంతాల్లో పలు హోటళ్లు కిటకి టలా డుతున్నాయి.

**ప్రత్యేక టీంల ద్వారా ఏర్పాట్లు..** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏపీలోని వివిధ జిల్లాలకు చెందిన వారు పెద్దఎత్తున ఉపాధి పొందుతున్నారు. వారిలో చాలావరకు తెలంగాణతోపాటు.. సొంతూళ్లలోనూ ఓట్లు ఉన్నాయి. అందుకు ఇక్కడ ఉపాధి పొందుతున్న ఏపీ ఓటర్లను గుర్తించి వారిని ఓటేసేందుకు తీసుకుచ్చే విధంగా అభ్యర్థులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా టీంలు నగరంలో ఉంటున్న ఓటర్లను గుర్తించి వారి మొబైల్ నెంబర్లు సేకరిస్తున్నారు. తర్వాత ఫోన్‌కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా నగరంలోని కన్వెన్షన్ సెంటర్లు, ఫంక్షన్స్ హాల్స్‌లో ,వివిధ హోటళ్లలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం ఇస్తున్నారు. లోకేషన్ షేర్‌చేయడంతోపాటు క్యూర్ కోడ్‌ను స్కాన్ చేసుకుని ఫలానా చోటుకు రావాలంటూ సూచిస్తున్నారు.

**బస్సులు పెడుతున్నాం వచ్చేయండి..** హైదరాబాద్‌లోనే అత్యధికంగా ఏపీ ఓటర్లు ఉండటంతో వారిని రప్పించడం పైనే అభ్యర్థులంతా ఎక్కువగా దృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే గ్రామాల వారీగా ఓటర్ లిస్టుల్లో పేర్లు ఉన్నవారిని ఏకం చేసి తమతమ నియోజకవర్గాలకు రప్పించేందుకు బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. శుక్ర,శని,ఆది వారాల్లో బస్సులు హైదరాబాద్‌లో అంబాటులో ఉంటాయని తమ ఓటర్లకు ఫోన్లు చేసి చెబుతున్నారు. తాము సూచించిన పాయింట్ వద్దకు రావాలని అక్కడి నుంచి తీసుకెళ్ళి మళ్ళీ తీసుకువచ్చే బాధ్యత తమదేనని చెబుతున్నారు. ఇలా కృష్ణా, గుంటూరు, ప్రకాశం, జిల్లాలకు వెళ్లే ఓటర్లకు ఒక్కో బస్సుకు ఆర్టీసి రూ.80వేలు వసూలు చేస్తుండగా ప్రైవేట్ బస్సులకు రూ.1.20 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.దీంతో తమ ఓటర్లను రప్పించేందుకు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సైతం ఎంతైనా ఖర్చుచేసేందుకు వెనకవడాటం లేదని సమాచారం.

# లెక్క ఉన్నా సీజ్ చేశారు

### రసీదు ఉన్నా డబ్బు సీజ్ చేసినందుకు పోలీసులపై ఫిర్యాదు

- సరైన ఆధారాలు లేకుండా డబ్బు రవాణా
- లెక్కలో లేని డబ్బు సీజ్ చేసిన డబ్బు ఐటీ శాఖకు పంపుతామన్న పోలీసులు
- పోలీసుల తనిఖీల్లో కోట్లలో డబ్బు



హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త: నగరంలో జరుపుతున్న తనిఖీల్లో రూ.1 కోటికి తక్కువ కాకుండా డబ్బు దొరుకుతోందని పోలీసులు చెబుతున్నారు. సీజ్ చేసిన డబ్బుకు సంబంధించి పక్కా వివరాలతో రికార్డు మెయిన్‌టెయిన్ చేస్తామనీ, సరైన ఆధారాలు లేని నగదు గనుక తనిఖీల్లో బయట పడితే అధికారికంగా సీజ్ చేసిన అనంతరం ఐటీ శాఖకు అప్పగి స్తామని స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చాకా ఇప్పటివరకూ జరిగిన తనిఖీల్లో రూ.104 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. వాహన తనిఖీల్లో భాగంగా బ్యాంకులకు, అధికారిక ట్రస్టులకూ డబ్బు తరలించేటప్పుడు, ఆ నగదుకు సరైన ఆధారాలని సిద్ధం చేసి, తగు జాగ్రత్తలు తీసుకో వాలనీ, సరైన రికార్డులు లేని పక్షంలో డబ్బుని సీజ్ చేయక తప్పదనీ పోలీసు శాఖవారు పేర్కొన్నారు.

**బ్యాంకుకు చేరే డబ్బు సీజ్..** ఎన్నికలకు పోలింగ్ దగ్గర పడుతున్న వేళ తెలంగాణలో పోలీసులు అప్రమత్తమ య్యారు. ఈసీ ఆదేశాలతో క్షేత్ర స్థాయిలో విస్తృత సోధాలు చేపట్టారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసిన పోలీసులు సోధాలను తీవ్రతరం చేస్తున్నారు. నేతలు ఓటర్ల ను డబ్బు, మధ్యం, ఇతర వస్తువులతో ప్రలోభపెట్టకుండా రేయింబవళ్ళు పకడ్బందీగా పహారా కాస్తున్నారు. ఈ క్రమం లోనే గత వారం నగరంలోని మాదాపూర్, బషీరాబాద్, కొత్తూరు, చందానగర్, రాజేంద్రనగర్, నార్సింగి, బాలా నగర్ తదితర పలు ప్రాంతాల పోలీస్‌స్టేషన్ల పరిదుల్లో దఫాల వారీగా రూ.2 కోట్లు సీజ్ చేసిన పోలీసులు తాజాగా రూ.1.5 కోట్లను తనిఖీల్లో భాగంగా పట్టుకున్నారు. నగరంలో మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాల్లో సైబరాబాద్ ఎస్‌ఓటీ పోలీసులు వాహనాల మిగతా సిటీ 2వ పేజీలో

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- 3986 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు
- ప్రతి పోలింగ్ బూత్‌లో వెబ్ కాస్టింగ్
- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్




పోలింగ్ డేట్ తెలిపే స్టిక్కర్, ఐఓట్ ఫర్ షూర్ పోస్టర్‌ల ఆవిష్కరిస్తున్న రోనాల్డ్‌రోస్, సిపి శ్రీనివాస్‌రెడ్డి, అనుదీప్‌దురిశెట్టి తదితరులు

హైదరాబాద్, మే 7,ప్రభాతవార్త: మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు, కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల పోలింగ్ నిర్వాహణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లతో సిద్దంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి ,జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం పోలింగ్ నిర్వాహణ ఏర్పాట్లపై సిపి శ్రీనివాస్‌రెడ్డితోపాటు హైదరాబాద్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజవర్గాల రిటర్నింగ్ అధికారులు అనుదీప్ దురిశెట్టి ,హేమంత్ కేశవ్‌పాటిల్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ పార్లమెంట్ ,అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ పార్లమెంట్‌కు 30మంది, సికింద్రాబాద్ పార్లమెంట్‌కు 45మంది అభ్యర్థులు పోటీచేస్తున్నట్లు తెలిపారు. అలాగే కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి 15మంది అభ్యర్థులు ఎపోటీలో ఉన్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 45,91,201 మంది ఉన్నారని అందులో 23,38,857మంది పురుషులు ,22, 52,008మంది మహిళలు, 336మంది థర్డ్‌జెండర్ ఓటర్లు ఉన్నారని వివరించారు. సిటీ 2వపేజీలో

## బావను హత్య చేసిన బావమరిది

అల్వాల్, మే 7 ప్రభాతవార్త: కుటుంబ కలహాలు నేపద్యంలో క్షణికావేశంలో బావను బావమరిది హత్య చేసిన సంఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. హత్యకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్వాల్ భారతి నగర్‌లో భార్య భర్తలు యోగేందర్(40), జానకిలు 16 సంవత్సరాలు కూతురితో పాటు నివాసం ఉంటున్నారు. జానకికి యోగేందర్ రెండవ భర్త కాగా 16 సంవత్సరాలు కూతురు మొదటి భర్త సంతానం. యోగేందర్ తాపీ మేస్త్రీగా పని చేస్తూనే దొంగతనాలు చేసేవాడు. ఇతనిపై నగరంలోని పలు పోలీసు స్టేషన్లలో కేసులు నమోదైన నేపథ్యంలో ఇటీవలే జైలు నుంచి బయటకి వచ్చాడు. మంగళవారం తెల్లవారు జామున భార్య భర్తలు యోగేందర్, జానకి మద్య గొడవ జరిగింది. తనతో పాటు కూతురిని కొడుతున్నాడని మచ్చబొల్లారంలో నివసించే సోదరుడు సుబ్రహ్మణ్యంకు జానకి ఫోన్ చేసింది. మద్యం మత్తులో ఉన్న అతను ఒంటి గంట ప్రాంతంలో సోదరి ఇంటికి వచ్చాడు. బావ బావమరుదులు మద్య వాదోపవాదాలు జరిగి ఆగ్రహావేశాలకు లోనయ్యారు. సుబ్రహ్మణ్యం యోగేందర్‌పై దాడి చేయడంతో పాటుగా బండ రాయితో చాతిపై బలంగా కొట్టాడు. తీవ్రంగా గాపడిన యోగేందర్ అక్కడిక్కడే కుప్పకూ లాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు జానకిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. హత్య జరిగిన వెంటనే సుబ్రహ్మణ్యం అక్కడి నుంచి పరారయ్యాడు. ఇదిలా ఉండగా భర్తను హతమార్చడంలో సోదరుడికి జానకి సహకరించినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన అడ్డగుట్ట నేతలు

అడ్డగుట్ట, మే 7 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మహంకాలి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిమేకల సారంగపాని కిషన్ మోర్చా అధ్యక్షులు సి.హెచ్.కన్నాభిరామ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. నాయకులు బల్‌దేవ్, సాయిబాబా, సత్య కిషోర్, యాదగిరి, మహేశ్, శ్రావణ్,ఎసాయి,రాజశేఖర్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మైనార్టీ వర్గాల మధ్య విద్వేష జ్వాలను రగిలిస్తున్న బిజెపిని ఓడించాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా పిలుపు



సైఫాబాద్, మే 7 ప్రభాతవార్త: సమాజంలోని మైనార్టి వర్గాల మధ్య విభేదాలు సృష్టించి బిజెపి విద్వేష జాలలను రగిలిస్తున్నదని, ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి, రాజ్యసభ మాజీ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా ఆరోపించారు. దేశంలో ఉన్న అసలు సమస్యలను నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు బిజెపి విభజన రాజకీయాలను చేస్తున్నదని ఆయన విమర్శించారు. అఖిల భారత తంజీమ్-ఎ-ఇన్సాఫ్ హైదరాబాద్ జిల్లా సర్వసభ్యసమావేశం మంగళవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో జరిగింది. ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అహ్మద్‌ఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా అజీజ్‌పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ.టి.నర్సింహ్మా గౌరవ అతిధిగా పాల్గొన్నారు. గత పది సంవత్సరాలుగా బిజెపి దేశ ప్రజలకు చేసింది ఏమిటి, చేయబోయేది చెప్పకుండా కేవలం మైనార్టిలనే లక్ష్యంగా పెట్టుకుని ఎన్నికల ప్రచారం చేస్తూ మళ్ళీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.భారత దేశం అనేది భిన్న విశ్వాసాల ప్రజల పరస్పర అవగాహనతో కలిసి ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించి తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ.టి.నర్సింహ్మా మాట్లాడుతూ మోదీ నిరంకుశ విధానాల వల్ల ప్రజలు అన్ని స్థాయిలలో వేదింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇన్సాఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మునీర్ పటేల్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో భాగంగా వివిధ పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన ఇవిఎం మిషన్లను వెస్లీ కళాశాలలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ. ఎం.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

